Estd. 1930.

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

10 పేజీలు అణా:

# జమీన్ రైతు

సంపుటం 13
సంచిక 11

శుక్రవారము : నెల్లూరు : 13-3-42

నెల్లూరు వెంకట్రామానాయుడు.
సంపాదకుడు:

## నెల్లూరు మతకలహాలు

తిరుగా ఒక కత్తిపోటు

ఒకయిల్లు దహనం

17 తేది ఉత్సవం

### కత్తిపోటు

నవాబుపేట మసీదువీధి కాపురస్తుడు, లాడాలు కొట్టే వృత్తి, సయ్యద్ ఇస్మాయిల్ అనేఅతను (వయస్సు 40) తే 11-3-42 ది పగలు 11 గం॥ లప్పుడు నవాబుపేటలో దక్షిణాన్నుండి ఉత్తరానికి పొయ్యే యిందుకూరు పేటరోడ్డులో నారాయణ రామయ్య యింటిముందునుండి తూర్పుగా పొయ్యేరోడ్డు ఇందుకూరు పేటరోడ్డులో కలిసే చోట అంబేలింగబలిజవీధిన ఉత్తరంగా ఆసాహెబ్ పోతుండగా యెవరో దుండగీడు వెనుకప్రక్కనుండి వచ్చి వీపున కుడిరెట్టక్రింద చిమువాతో పొడిచి వెళ్లిపొయ్యాడట. ఆకత్తి ముందుకు పొడుచుకొచ్చింది. వెంటనే అతన్ని కొందరు మహమ్మదీయులు నవాబుపేటస్టేషనుకు బండిలో తీసుకొనిపోయినారు. స్టేషనులో అతనివల్ల మరణవాఙ్మూలం తీసుకొని ఆసుపత్రిచేర్చారు. ఆ వాఙ్మూలంలో ప్రక్కన అరుగుమీద ప్రత్తి శ్రీరాములుశెట్టి, పెనుబోలు సుబ్బయ్యగారలు కూర్చొని ఉండి, పెనుబోలు సుబ్బయ్య తురక గాడిదకొడుకు పోతుంటే చూస్తున్నావేమిరా అన్నట్టు అంతట దండే వరదయ్య కొడుకు సుబ్బరామయ్య పొడిచినట్లు చెప్పినాడట. ఈ ముస్లిము ఆసుపత్రిలో బాగున్నాడు. ప్రమాదంలేదు. ఇంకా ఎవ్వరిని అరెస్టుచేయలేదు.

### ఇల్లు దహనం

పైన ఉదహరించిన సాహెబును పొడిచిన ప్రదేశానికి తూర్పున అరఫర్లాంగులో అంటే నవాబుపేట శివుడిదేవళానికి వెనుకప్రక్కన వేదరాలు పాలి కోటమ్మ యింటిని 11 తేది రాత్రి 10½ గం॥ల ప్రాంతంలో కాల్చేశారు. షుమారు రు 25 ల నష్టంవుంటుంది. అప్పుడు ఆమె మరొకరి ఇంట్లో పడుకొనివుండినది.

### 17 తేది ఉత్సవం

17 తేది ఉగాదినాడు తిరుగా నరసింహస్వామి వుత్సవముకు లైసెన్సుకు పెట్టారు. ఇంకా లైసెన్సు వచ్చినట్లులేదు.

### ప్యూనిటివ్ పోలీసు

నెల్లూరునగరం కొట్లాటలతో నిండివుండడంచేత, 1942 మార్చి 10 ది నుండి ఒకసంవత్సరం పాటు నెల్లూరులో అదనపు పోలీసుసిబ్బందిని ఉంచాలిఅనీ, ఈదర్జంఖర్చులు నెల్లూరుపౌరులే భరించాలిఅనీ, మద్రాసు ప్రభుత్వంవారు ప్రకటించారు.

★

8 తేది గ్రంధి పుల్లయ్యశెట్టిమీద దౌర్జన్య కృషి జరిగిందట.

★

9 తేది సాయంత్రం 7 గం॥లకు టవున్ పోలీసుస్టేషనుకు 50 గజాల్లో ఉండే జండావీధి దగ్గర పేటేటి వెంకయ్యశెట్టిగారిని ముస్లిం కాలే షూ చెప్పుతో కొట్టినాడని రిపోర్టు చేయబడింది.

★

కలువాయిలో గత సం॥జరిగిన రైటింగ్ కేసును విచారించి నెల్లూరు డిస్ట్రిక్ట మెజిస్ట్రేటుగారు 6 తేదిన తీర్పుచెప్పుచు 17 మంది హిందువులకు, 30 మంది ముస్లిములకు చెరి నాలుగేసిమాసాల కఠిన శిక్ష విధించిరి. శిక్షానంతరం సత్ప్రవర్తనకు 6 నెలలు జామీను యివ్వవలెననిరి.

★

స్పెషల్ మేజస్ట్రేటువద్ద పెట్టినకేసులలో 12 మాత్రం పోలీసులు ఉపసంహారించుకున్నారట.

★

27 మంది హిందువులు, 27 మంది మహమ్మదీయులమీదపెట్టిన జామీను కేసులు నెల్లూరు డిస్ట్రిక్ట మెజిస్ట్రేటువారు 5 తేదిన త్రోసివేసిరి.

★

### మరొక హత్యకేసు తోసివేత.

గలాటాల సందర్భమున రైల్వేస్టేషనుదగ్గర నొక హిందూ బిచ్చగాణ్ణి పొడిచి చంపినాడని రహిమాన్ అను మహమ్మదీయునిమీద పెట్టబడ్డకేసు సెషన్సు జడ్జిగారియెదుట విచారణకు వచ్చింది. అసెస్సర్లందరూ సదరు ముద్దాయి నిర్దోషియని అభిప్రాయమిచ్చినందున జడ్జిగారు అసెస్సర్లతో ఏకీభవించి ముద్దాయి నిర్దోషియని 10-3-42 తేదిన తీర్పు చెప్పెను.

---

### మసీదులముందు మేళములు.

ఈనెల 15 ది కందుకూరులో మసీదులముందు మేళములు వాయించుచూ హిందువుల ఉత్సవములు జరుగగలవు. హిందూసభాధ్యక్షుడు పైడా సుబ్బరామయ్యగారును, జిల్లాఅధికారులును సముఖములో వుండేటట్లుంది.



డిటెన్యూగానున్న శ్రీ ఆచార్యరంగాగారిని 11 తేది సా॥ యే వరత్తులులేకనే వేలూరు జైలునుండి విడుదలచేసిరి. ఈమధ్య డిటెన్యూలనుగూర్చి జరిగిన విచారణమును, ఈ విడుదలకును సంబంధం లేదట.

రంగాగారు 3-4-40 తేదిన మద్రాసులో నిర్బంధింపబడి 1 సం॥ శిక్ష విధింపబడెను. శిక్ష

## ఆచార్య రంగాగారి విడుదల

11-2-41 దిన తిరుచిరాపల్లినుండి విడుదలకాగానే వేలూరు సెంట్రల్ జైలులో డిటెన్యూగా నిర్బంధింపబడిరి.

★

## స్వామి సహజానందగారి విడుదల

అఖిలభారత కిసాన్ (రైతు) సంఘాధ్యక్షులైన శ్రీ స్వామి సహజానందగారిని తే 8 ది హజారీబాగ్ సెంట్రల్ జైలునుండి విడుదలచేసిరి. వీరికి డిఫెన్సు ఆక్టుక్రింద 1940 ఏప్రెలులో 3 సం॥ల కఠినశిక్ష విధింపబడెను.

## మద్రాసు బక్కింగ్‌హాం కర్నాటిక్ మిల్సులో సమ్మెలు — కాల్పులు.

●

కార్మికుల వేతనములవిషయములో తగాదాలు ఏర్పడి, బక్కింగ్‌హాం కర్నాటిక్ మిల్సులో సమ్మెలు జరిగినవి. మార్చి 11 దిన కార్మిక సంఘమువారు సమ్మెలు సంఘనియమములకు లోబడి జరుగలేదుగనుక నిలుపమని కోరిరి. కార్మికులు మిల్లుల ఆవరణంలో ప్రవేశించిరిగాని పనిలోకి పోలేదు. అన్నిశాఖలు పనిచేస్తుంటే పనిచేయలేదు. సమ్మెచేసిన వర్గంవారు యితరవర్గాలవారిని తొందరచేయసాగిరి. పోలీసువారి సహాయం కోరబడినది. పోలీసులు లాఠీలను తిరుగవేసిరి. ఈసమయంలో పోలీసులమీద రాళ్లుపడుతుండెను. ఈసందర్భంలో 5 మంది నాయకులు అరెస్టుచేయబడిరి. 7 కార్మికులకు దెబ్బలు తగిలినవి. అన్ని డిపార్టుమెంటులు పనిచాలించినవి. గలాటా ప్రారంభమైంది. కార్మికులు ఇనపకమ్ములు ఉపయోగించిరి. కాల్పులు అవసరమైనవి. 18 రౌండ్లు ప్రేల్చబడినవి. ఇంతలో సర్కుటాల్ కారును నాశనం చేశారు. పోలీసులాఠీలు తిరుగ పెట్టబడినవి. గలాటా చెలరేగింది. తిరుగా కాల్పులు జరిగినవి.

ఇంతలో బక్కింగుహాం మిల్సులో చేర్లు తెరువబడ్డవి. కర్నాటిక్ మిల్లులలో అపాయం జరుగలేదుగాని బ్యారక్సురోడ్డులో రాళ్లు తీసుకొని పోలీసులమీద విసరిరి. తిరిగి ఇచట కాల్పులు జరిగెను. ఇచట ఇద్దరు నాయకులు మరణించిరి ప్రజలు వెళ్లిపోయిరి.

### కాల్పుల వివరం.

| | |
|---|---|
| ఇంతవరకు చనిపోయినవారు | 8 |
| తీవ్రగాయములు తగిలినవారు పోలీసు ఫోర్సు— | 8 |
| సైక్రైజడ్ | 1 |
| ఇతరులు (1 స్త్రీ) | 17 |

17 లో 14 మందికి తుపాకిదెబ్బలు తగిలినవి. 100 మందికి చిల్లరదెబ్బలు తగిలినవి. వీరిలో 50 మంది పోలీసులు సార్జెంటు కలరు.

---

చర్మరక్షక




పాదరక్షలు, కిరపొలీ, పౌచులు, మిలటరీ మెలు, గన్సు, బెల్టులు, గజేరియా_ వగైరాసామానులు,
డ్రమ్ములు, కత్తి_ స్నానపుకోవలు, బెంచీలు, కోళ్లపుబుట్లు గ్యారంటీగా ఇచ్చెదము.

చర్మరక్షకడిపో. కామాక్షినగరము. నెల్లూరు.

# పెద్దల అభిప్రాయాలు

"హిందూధర్మము ఇండియాకు గర్భశత్రువు. సహనము, సమానత్వము ఇందులో కనపడవు. హిందువు అంటే మచ్చిరబుద్ధి గలవాడని (Reactionary) అని అర్థము. గౌరవము, నాగరికత, సత్యము, ఆత్మవిశ్వాసముగల ఎవరూ హిందువుగా వుండ నిష్టపడరు. ఈ ఆదివిజాతివారి మతమును అంగీకరించరు. ఈమతము కేవలము అమానుషత్వంమీద ఆధారపడింది. ఈమతంవల్ల అపవిత్రమైనవారనీ, నూటికి 97 మందిని చెప్పే దేవతలుగల ఈమతము, నూటికి ముగ్గురిని ఈ 97 మ [illegible] ఊడిగం చెయ్యమనే ఈమతాన్ని ఇక ఏమనాలి? కాలేజీ విద్యార్థులు ఈమతాన్ని ధ్వంసంచేసే బాంబులు తయారుచెయ్యాలిఅని విద్యార్థులను హెచ్చరిస్తాము. ఈ హిందూధర్మం ఉన్నంతవరకు ఇండియాకు క్షేమంగానీ, మోక్షంగానీ లేదు."

—లిబ్నా పత్రికనుండి.

★

పై వ్యాసం చదువుతుంటే పాకిస్తానంలో వుండబోయ్యే హిందువులగతి యేమికావాలి? ఆదివిజాతివారిని హిందువులను అణచివేస్తారా? ఈపత్రిక చదివితే రెండుజాతులమధ్య పోరాటం పెంచడంతప్ప మరేమీ కనపడదు. ఈవ్యవహారం హేతువాదంచేత, బలుకుబడిచేత గాకుండా చేతులుకలపడంచేత పరిష్కారం అయితే యిక నేనేమీ పలకను....

—మహాత్మా గాంధి.

★

భారత ప్రభుత్వం యుద్ధసన్నాహములు చేస్తుంటే రీదదేశం ధరింపజాలదని నిరసించినవారు, ఒక రాజకీయ ప్రకటన చేసినంతమాత్రాన లక్షలకొలది సంగ్రామయోధులు పుట్టతెప్పలుగ ఉద్భవిల్లుదురనీ, మట్టినుండి వీరులను తయారుచేయుదురనీ, చెప్పుట విపరీతముగను, అసందర్భముగను కన్పడకమానదు. గ్రామ పరిశ్రమలను, యంత్రోత్పత్తి తనక్రింద నుంచుకున్నట్లు, ఆకతాయిలను, శిక్షితులను తన అజమాయిషీక్రింద ఉంచుకోవాలి.

—అమెరీప్రభువు.

★

ఇంగ్లండులో హోంగార్డులు యుద్ధకార్యాలతాంక్రింద వుంటారు. హోంగార్డు సైనికసంస్థయే. యుద్ధప్రారంభమునకు పూర్వము ఇండియాలోకూడా టెరిటోరియల్ సైన్యం వుండింది. యుద్ధం ప్రారంభమైనతర్వాత ఇది అసలు సేనలో కలిసిపోయింది. భారతదేశంలో ప్రస్తుతం మనుష్యులు, ఆయుధసామగ్రి, బోధకులు తక్కువ వుండేవారిని ఇతరపనులకు వినియోగించు వీలులేదు ఇప్పుడు పెరిగేసేవరకే భారతరక్షణ సేన అనుకోండి.

—ఇండియా సర్వసేనాని.

ప్రాన్సు పడిపోయినతర్వాత బ్రిటను లో ఆయుధసామగ్రి తక్కువగా వుండలేదా, అంతటి హోంగార్డులను నిర్మించ వీలైనప్పుడు యీదేశంలో ఎందుకు వీలుగాదు? ఈదేశ క్షేమంకొరకంటే తమక్షేమముకొరకు [illegible] భారతీయుల పాలసులు తలచినంతకాలము, ఈ ప్రభుత్వముంటే.

—పండిత కుంజ్రూ.

## మద్రాసు.

[illegible] మద్రాసుబీచీలో ఉత్తరం తెండియార్పేట నుండి దక్షిణం అడయారువరకు ద్యూటీలో వుండే మిలిటరీవారుతప్ప ఎవరూ వుండకూడదు. అక్కడవుండే గుడిసెలు, పడవలు, వలలు వగైరాలు వెంటనే తీసివెయ్యాలి. పగటిపూట చేపలు పట్టుకు వెండుకుగా ప్రత్యేకపాసులు ఇవ్వబడతవి. అని మిలిటరీఅధికారులు ప్రకటించారు.

## కానొల్లుపాడు

అక్కా పట్టభ్యాలల్లి పిచ్చమ్మగారు పాఠశాలకు భవనం కట్టించ సంకల్పించుకొన్నారు. అన్నదానంకంటే కూడా విద్యాదానం గొప్పదిగదా! అచిరకాలంలోనే ఆమెగారికృషి నెరవేరుగాక.

★

'అన్న తెలియనియోగికి కైవల్యమేల మెండు' అన్నట్లు మా బీదనివాలు వెంకటేశురెడ్డిగారికి శాశ్వత ఖ్యాతివిష్టమెందు. ఇది మంచిమాటలతో స్వకార్యాలు సాధించుకునే ఆశ్రయితమే గాని చేసపాటు ఇంత చెయ్యజాలదానికే అవశ్యం కాదు. ఇట్టివారిని నిఘంటువుల్లో స్వార్థపరులంటారుగాని, నిష్టాగరిష్టులనరు. వీరికి నిజమైనదారి దొరుకుగాక.

★

రంగరాయుకొండ [illegible] ఫ్లాటుఫారం [illegible] సెట్టించ [illegible] చందాలు వసూలుచేస్తున్నారు.

—ఒక రెడ్డి.

## పిఠాపురం ఎలక్షన్.

[illegible] ఎలక్షన్ 16 తేదిన జరుగుతుంది. [illegible] వేయిస్తాం, [illegible] కట్టిస్తాం, [illegible] అని ఎలక్షన్ ప్రచారాలు పల్లెల్లో సాగుతున్నవి, వాటిసంగతెట్లుండదండి.

అభ్యాసగాదా! ఈమాటు కామ [illegible] రెడ్డికి అవకాశమిస్తే గ్రామం బాగుపడుతుంది. ఏమంటారు?

—కె. సి. శెట్టి.



సారథి వారి—

*

# ఉగాది కానుక




*CHIEF DISTRIBUTORS:*
**SARASWATHI TALKIES LTD.,**
**Bezwada & Bangalore City.**

FOR MADRAS, TAMILNAD, BURMA & OTHER OVERSEAS:
South India Pictures, Madras.

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 108 Tanguturi St., Nellore.